


పైసకోట్టు.. ఫైల్ పట్టు...
సబ్ రిజిస్ట్రార్ వసూళ్ల దందా...

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -164 మంగళవారం16 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

**చట్టంలోని కీలక ప్రొవిజన్ ను నిలిపివేస్తూ ఆదేశాలు**

**మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

**వక్ఫ్ బోర్డులో ముస్లింలే మెజారిటీ సంఖ్యలో ఉండాలని వ్యాఖ్య**




వక్ఫ్ (సవరణ) చట్టం-2025 పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన ప్రొవిజన్ ను నిలిపివేసింది. అయితే, మొత్తంగా చట్టంపై స్టే విధించాలంటూ పిటిషన్ దారులు చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణలో భాగంగా 'కనీసం ఐదేళ్లు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుంది' **మిగతా 2లో...**

# భారత్‌కు అండగా రష్యా

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..

భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం

భారత్‌కు అండగా నిలిచిన రష్యా

తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో

అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్


2లో.

# టెండర్లు పిలవండి

**వీధి దీపాల నిర్వహణ - పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం**

**సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**



హైదరాబాద్**సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**
వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమిక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశం చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి,**మిగతా 2లో...**




# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

**కృత్రిమ మేధపై కేంద్రం నిర్మల సీతారామన్**

**ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ**

**ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి**

**ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన**

**నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా**మిగతా 2లో...**



# కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన**

**సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష**



హైదరాబాద్**సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**
ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఐటి మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు

## సిఎం రేవంత్‌తో యూస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ



హైదరాబాద్**సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ అనాథ అయిపోయింది

**జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**

**గొడవలు సహజం.. బజారున పడొద్దు: కేటీఆర్**

**విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన**

**వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ**




హైదరాబాద్**సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**
"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం,**మిగతా 2లో...**

# అక్రిడేషన్ కార్డులపై విధివిధానాలు రూపొందించాలి

**అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు -అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం**



హైదరాబాద్**సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ???పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు.

# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

(మొదటి పేజీ తరువాయి)
బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

# భారత్‌కు అండగా రష్యా

(మొదటి పేజీ తరువాయి)
భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది.ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు.అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది. ఈ బంధం జాతీయ ప్రయోజనాల ఆధారంగా రూపుదిద్దుకుందని, బయటి శక్తుల ఆదేశాలతో కాదని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతిని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్
# అనాథ అయిపోయింది

(మొదటి పేజీ తరువాయి)
వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)
అనే ప్రొవిజన్ ను కేంద్రం ఈ చట్టంలో చేర్చింది.ఈ ప్రొవిజన్ పై సుప్రీం కోర్టు తాజాగా స్పందిస్తూ.. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసే వరకు దీనిని నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. కాగా, ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలైన విషయం తెలిసిందే.వక్ఫ్ సవరణ చట్టంలో కొన్ని సెక్షన్లకు కొంత రక్షణ అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్ సీఈవోగా ముస్లిం సభ్యుడే ఉండాలని, మొత్తం సభ్యులలో ముస్లిమేతరుల సంఖ్య ముగ్గురు లేదా నలుగురికి పరిమితం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది.

# కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు-తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు-దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# టెండర్లు పిలవండి



సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

## కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి

న్యూఢిల్లీసెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక
ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి



వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు-లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు-ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు.ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు- అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## అక్రిడేషన్ కార్డులపై
# విధివిధానాలు రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)
ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్ధరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడెమి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



హుజూరాబాద్,సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

# విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

గీసుకొండ/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ జిల్లా గీసుకొండ మండల తాసిల్దార్ కార్యాలయం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ చేయూత పెంచేదారుల ఆధ్వర్యంలో సోమవారం ముట్టడి చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గీసుకొండ మండలం ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గీసుకొండ మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2000 నుండి 4,000 కు 4000 నుండి 6 వేలకు పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి వృద్ధులు వితంతుల వికలాంగుల చేయూత పింఛన్దారుల చేత ఓట్లు వేసుకొని




అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇప్పటివరకు పెన్షన్ పెంచడం పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుందని హెచ్చరించారు. తాసిల్దారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
ఇనుముల పూర్ణయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న పెల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులువీహెచ్పీఎస్ సిహెచ్ పిఎస్ నాయకులు దౌడు రమేష్ విహెచ్పిఎస్ ఇనుముల సునీత సుశీల ఆంజనేయులు రాంబాబు జయపాల్ మలికాంబ రాజేష్ లక్ష్మి సారమ్మ నరసయ్య రాజిరెడ్డి సులోచన గోపాల్ యాదవ్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పైసకోట్టు.. పైల్ పట్టు...

## సబ్ రిజిస్ట్రార్ వసూళ్ల దందా...


**వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు. - వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ ప్రభాకర్ రావు ను సస్పెండ్ చేయ్యాలి**

**రాష్ట్ర పొలిట్‌బ్యూరో సాభ్యుడు .ఈరెల్లి.శ్రీనివాస్ మాదిగ**











**వర్ధన్నపేట/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** పైసకోట్టు ఫైల్ పట్టు..అనే రీతిలో వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ కార్యలయంలో వస్సుల దందా కొనసాగుతుందనివర్ధన్నపేట రిజిస్ట్రేషన్ అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు.వసూళ్లకు పాల్పడుతున్న వర్ధన్నపేట సబ్ రిజిస్టార్ ప్రభాకర్ రావు ను సస్పెండ్ చేయ్యాలనిరాష్ట్ర పొలిట్‌బ్యూరో సాభ్యుడు ఈరెల్లి.శ్రీనివాస్ మాదిగ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఫైల్ కదలాలంటే పైసలు ఇవ్వాల్సిందేనని రిజిస్ట్రేషన్ కార్యాలయం లో జరుగుతున్న అక్రమాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఫైల్ కదలాలంటే బి ఆర్ ఎస్ పార్టీకి సంబందించిన నాయకులు వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ ఎలేందర్ రెడ్డి, శ్రీకాంత్ కనుసైగల్లో నడుస్తుందన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటిలో పనిచేసే వ్యక్తులు అనుమతి పత్రము కావాలంటే ఇవ్వరు. ఎలెందర్ రెడ్డి చెబితేనే ఇస్తాడని తెలిపారు. ప్రభుత్వానికి కట్టే చలాన విషయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జిమ్మిక్కు చేస్తున్నారని. తొలుత పర్సెంటేజ్ తో లెక్కలువేసి ఆ తరువాత కమీషన్ మాట్లాడుకొని తగ్గించి చూపుతున్నారని. అలాగే కార్యాలయంలో ఎవరికి ఎంత వాటా ఇవ్వాలో చెబుతూ దర్జాగా ముడుపులు వసూలు చేస్తున్నారన్నారు. ఒకవేళ ముడుపులు ఇవ్వని పక్షములో డాక్యుమెంట్ లో లోపాలు ఉన్నాయని చెబుతూ రిజిస్ట్రేషన్ కు తిరకాసు పెడుతు ఇబందులకు గురించేస్తున్నారని వివరించారు. ఈ మద్యనే ఒక గ్రామానికి చెందిన ఇద్దరి అన్నదమ్ముళ్ల ఇంటితో పాటు స్థలాన్ని ఒక్కరికే రిజిస్ట్రేషన్ వేసి రికార్డు సృష్టించారు. గ్రామ పంచాయతీ రికార్డులో ఇద్దరి సోదరులకు ఇంటి నెంబర్ కేటాయించి చాలా సంవత్సరాలు కాగా అందులో ఒకరు తన ఇంటి నెంబరుతో మొత్తం ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు దీనికి గ్రామ పంచాయతీ అధికారులు అనుమతులు అందించారు దీనితో ఇద్దరు అన్నదమ్ముళ్ళు గొడవపెట్టుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి కోర్టు చుట్టూ తిరిగే పరిస్తితి వచిన్న సందర్భనీ గుర్తు చేశారు. ఇంటి నెంబర్ ఉండి దాని చుట్టూ ఉన్న స్థలాన్ని కొలత వేసుకొని మ్యాప్ సమర్పిస్తే అది ఎవరి భూములైన రిజిస్ట్రేషన్ చేసే స్థితిలో ఉన్నట్లు అర్ధమౌతుంది. ప్రభుత్వం ప్లాట్లను పార్టుల మాదిరిగా రిజిస్ట్రేషన్ చేయడాన్ని నిలిపి వేసింది. ప్రభుత్వం జీవో ఇచ్చే వరకు పార్ట్ రిజిస్ట్రేషన్ చేయవద్దని చెప్తే పర్మిషన్ లేకున్నా పనైపోతుందనే ప్రచారం బి ఆర్ ఎస్ పార్టీకి సంబందించిన వారు రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు చెబుతున్నారు. ఇట్టి వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికారులు చేస్తున్న ఆగడాలను అరికట్టేలా సంబందిత అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ రిజిస్టేషన్ కార్యాలయ పరిదిలో వర్ధన్నపేట మండలంతో పాటు పర్వతగిరి మండలం, రాయపర్తి మండలాల్లోని సుమారు 70 నుంచి 80 గ్రామాల ప్రజలు




వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తారు. ఒక ప్లాటు రిజిస్ట్రేషన్ కావాలంటే మినిమం 40 వేల రూపాయల నుండి 80 వేల రూపాయలు వసూలు చేస్టు దిరికిన కడికి. దోచుకొంటున్నారాన్నారు. ఎప్పటికైనా రిజిస్టార్ ప్రభాకర్ రావు,వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ ఎలేందర్ రెడ్డి శ్రీకాంత్ లు చేస్తున్న వస్సులపై సమగ్ర విచారణ చెసి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోగలరని వినతిలో పేర్కొనట్లు తెలిపారు.ఈ విషయాల పై వివరాలు తెలలియాల్సి ఉంది...?

## ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రజాపాలన..?

**రైతు స్వయంగా యూరియా అందకనే ఆత్మహత్య యత్నం చేసుకున్నట్లు మీడియా కి తెలిపాడు**

**చిత్తశుద్ధి ఉంటే సరిపడ యూరియా అందించేలా కృషి చేయండి**

**ప్రతిపక్ష పార్టీ లపై ఎందుకు అక్కసు**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్**



**కొత్తగూడ/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** పంట ను బతికించుకోవడం కోసం రైతులు అహర్నిశలు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం యుద్ధం చేస్తుంటే అధికార పార్టీ నాయకులకు కనబడటం లేదా అని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ విమర్శించారు. యూరియా కోసం రైతులు రాత్రనక,పగలనక,ఎండకు ఎండి,వానకు తడిసి అన్నమో రామచంద్ర అంటుంటే అధికార పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సోమవారం కొత్తగూడ మండల కేంద్రం లో మల్లెల నర్సయ్య అనే రైతు యూరియా లేక పంట చేతికి రాదని మనస్తపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్షం పార్టీ అడ్డగోలు ప్రచారం చేస్తుందని ఆరోపించడం సిగ్గు చెటని అన్నారు. రైతు మల్లెల నర్సయ్య ను కుటుంబ సభ్యులు స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రంకు చేర్పించినప్పుడు రైతు మల్లెల నర్సయ్య స్వయంగా మీడియాకు యూరియ కొరత వల్లనే ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలిపాడని అన్నారు. అనవసర రాజకీయాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాపాలన అంటూ ప్రజలను రోడ్డు పాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని అన్నారు.

## వ్యక్తి గత విమర్శలు చేస్తే సహించేది లేదు




**రాయపర్తి/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**కాంగ్రెస్ నాయకులపై వ్యక్తి గత విమర్శలు చేస్తే సహించేది లేదని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బద్ధం రంగారెడ్డి, గారే బిక్షపతి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు.తమ పార్టీ నాయకుడు టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని ,బేరశరత్తుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని అన్నారు.పార్టీ లకు అతీతంగా ప్రజాసేవ చేసే నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న యూరియా కొరతను రాజకీయ లబ్ధి కోసమే మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వాడుకుంటున్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కూడా యూరియా కొరత ఉందని అన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని,కానీ వారిని నమ్మే స్థితిలో రైతులు లేరని అన్నారు.రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, గుగులోత్ యాకుబ్,నేతవత్ వీరు నాయక్,చందు మల్లయ్య,రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ ని సిజ్ చేసిన కల్లూరు ఎస్సై డి హరిత

**-ఆంధ్ర లో ఐతే టన్ను 600రూపాయలే.**

**-అదే తెలంగాణా లో ఐతే టన్ను 1500 రూపాయల వరకు అమ్మచ్చు.**



**కల్లూరు,సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్ర నుండి తెలంగాణలోకి అనుమతి లేకుండా వస్తున్న ఇసుక తరలిస్తున్న టిప్పర్ ని సీజ్ చేసిన కల్లూరు ఎస్సై డి హరిత.సోమవారం ఉదయం సుమారు 08:00 కు నమ్మదగిన సమాచారం మేరకు ఆంధ్ర నుండి ఎటువంటి అనుమతి లేకుండా కల్లూరు ఇసుక లోడుతో వచ్చిన AP-39-WG-5777 అను నెంబర్ గల ట్రిప్పర్ ని సీజ్ చేసి డ్రైవర్ మడిపల్లి శ్రీనివాసరావు ని, లారిని అదుపులో కి తీసుకోని స్టేషన్ కి తరీలించి కేసు నమోదు చేసి విచారించగా పరిటాల గ్రామం కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ కి చెందిన టిప్పర్ ఓనర్ మూలగొల్ల సుబ్బారెడ్డి తండ్రి సామి రెడ్డి వాహనం గా డ్రైవర్ తెలిపారు. మడిపల్లి శ్రీనివాస్ రావు ని విచారించగా ఆంధ్ర పర్మిషన్ తీసుకున్న ఆంధ్ర లో అమ్మితే టన్నుకు కేవలం 600 రూపాయలు మాత్రమే వస్తున్నాయని అదే ఆంధ్రాకి బార్డర్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని కల్లూరుకు తీసుకొని పొమ్మని అక్కడ అయితే టన్నుకి 1100 నుండి 1500 రూ వస్తాయి కల్లూరుకు వచ్చామని తెలిపారు. అనుమతిలేకుండా తెలంగాణ లోకి ప్రవేశించడం నేరము కాబట్టి అట్టి ట్రిప్పర్ లారీ ఏపీ -39-డబ్లు -5777 ని ఇసుక సుమారు 40 టన్నులు తో సహా సిజ్ చేసినట్లు స్టేషన్ ఎస్సై తెలిపారు.

## సేవా పక్షం విజయవంతం చేయాలి

**డాక్టర్ వన్నల వెంకటరమణ**





**వర్ధన్నపేట/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త) :** సెప్టెంబర్ 17 నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే "సేవా పక్షం" కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.జాతీయ పార్టీ ఆదేశానుసారం, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఖిలా వరంగల్ మండలంలో మండల అధ్యక్షులు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కో కన్వీనర్ సంగీత్ , కర్నె రవీందర్, మండలం సేవ పక్ష కన్వీనర్ చంద్ర మోహన్ సమక్షంలో మండల పరిధిలో సేవా పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంటీస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ
హాజరయ్యారు.అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని,అదేవిధంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో చేయవల్సిన కొన్ని కార్యక్రమాలు మహిళా మోర్చా తరుపున చిత్రాలేఖణం,స్వతంత్ర సమరయోధులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానించుకోవడం,మండల స్థాయి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాలని, దివ్యంగులను సన్మానించుకొనుట, దీన దయాల్ జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఇంట్లో మొక్క నాటడం ద్వారా ఈ 15 రోజులు చేయవల్సిందిగా పార్టీ ఆదేశించడంతో మండల నేతలకు చెయ్యవాల్సిన కార్యక్రమాలను డాక్టర్ వన్నాల వెంకట రమణ వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, కందిమల్ల మహేష్ , సిద్ధం నరేష్,మోహన చారి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళు ని అదుపులో కి తీసుకున్న పోలీసులు



**కల్లూరు/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని తూర్పులోకారం శివారులో పేకాట ఆడుతున్న 7గురిని అదుపులో కి తీసుకున్న ఎస్సై డి హరిత.సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు తూర్పు లోకారం శివారు లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు వెంటనే తన సిబ్బందితో వెళ్లి స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులో కి తీసుకున్నారు,వారి వద్ద నుండి 51000/- నగదు 4 బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సూర్య తండా కు బస్ సర్వీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాయపర్తి/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని సూర్య తండా, ఏ కే తండాకు సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో ఆర్టీసీ బస్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి సూర్య తండా, ఏకే తండాల ప్రజలు పెద్దఎత్తున డీజే పాటలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రవాణా సౌకర్యంతో తండా వాసుల కళ సాకారం అయిందని అన్నారు.మహిళలు,విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులకు ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.తండాల అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.ఎన్నో ఏళ్లుగా బస్ సౌకర్యానికి నోచుకోని తండాలకు బస్సు సర్వీస్ మొదలు కావడంతో తండ వాసులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్,డిపో మేనేజర్ పద్మావతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, మాచర్ల ప్రభాకర్,ఆకుల సురేందర్ రావు, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## ఎస్ పి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ డైరెక్టర్ యాశ్వంత్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్/ సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త) :** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ ను సోమవారం చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది.ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి తెలిపారు.

# శ్రీపతిపల్లిలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య దిష్టిబొమ్మ దగ్ధం

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త) :** మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే రాజయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, సోషల్ మీడి యా ఇంచార్జ్ రంగు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవా రం మాజీ ఎమ్మెల్యే రాజయ్య శవయాత్ర చేపట్టి, అనం తరం రాజయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సంద ర్భంగా రమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో శ్రీపతిపల్లి గ్రామ అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోని రాజయ్య శ్రీపతిపల్లి గ్రామానికి ఏమొఖం పెట్టుకొని వస్తున్నారు అని అన్నారు. శ్రీపతిపల్లి గ్రామ అభివృద్ధి కోసం 2 సంవత్సరాల కాలంలోనే మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి 1 కోటి 62 లక్షల విలువైన అభివృద్ధి పనులు మంజూరు చేసి శ్రీపతిపల్లిగ్రామాన్ని అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మరొకసారి అను చిత వ్యాఖ్యలు చేసినట్లయితే తాటికొండ రాజయ్యను



శ్రీపతిపల్లి గ్రామ పొలిమేరకు కూడా రానివ్వమని, తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రంగు రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పొలబోయిన నరేష్, చిల్పూర్ గుట్ట డైరెక్టర్ మోతే మహేశ్, బైరి సత్యనారాయణ,గుర్రపు రాజు, నీల కర్నాకర్,దున్నపోతుల వెంకటయ్య, తుపా కుల సాంబరాజు, పల్లపు యాదగిరి, మోతె ఉపేందర్, రంగు సతీశ్,నాగపూరీ చంద్రయ్య,తుపాకుల శంకర్, గద్దమీది రాజయ్య, పిట్టల రాజయ్య, రొద్ద యాదగిరి, భాషబోయిన



నర్సయ్య,సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్టల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ బయ్యారం మండలంలోని నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పాటశాల యందు ,విద్యార్థుల కిచెన్ హాల్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది,తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాల పై వారి యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో పాఠాలు బోదించాలని, షెడ్యుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేసి పాట్యంశాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి అక్కడి పేషెంట్ల యొక్క వివరాలను, వారికి అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, ఆసుపత్రి కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వైద్యానికి సంబందించిన అన్ని సదుపాయాలని కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాదులకు సంబందించిన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



**హుజురాబాద్/సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భం,జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగినాయి.మొదటగా ప్రిన్సిపాల్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించి , ప్రాముఖ్యతను వివరించారు. అద్భుతాలు సృష్టించాలన్నా,సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ముందుకు రావాలి అన్నా ఇంజనీర్ల ప్రాముఖ్యత వెలకట్టలేనిది.ఈ నేపథ్యంలో మన దేశానికి చెందిన .విశ్వేశ్వరయ్య పూర్వకాలంలో గీసిన నక్షలు,పెద్ద పెద్ద ప్రాజెక్టులకు ఇచ్చిన సూచనలు ఇప్పటికీ చరిత్రలో ఉన్నాయి.ఇలాంటి ఇంజనీర్లను తయారు చేసి సమాజానికి అందించే కోర్సులు మన హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండడం చాలా గర్వకారణం అని ప్రసంగించారు,అంతేకాకుండా నవతర ఇంజనీర్లను తయారు చేస్తున్న కళాశాల అధ్యాపకులు శ్రీ.వాసుదేవా రావు,శ్రీ.విజేందర్ రెడ్డి,శ్రీ,మురళీ మోహన్, శ్రీ.యన్.వి .రమణలను శాలువా,పూలగుచ్చంతో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకులు వాసుదేవరావు మాట్లాడుతూ మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ స్థాయి నుండే ఇంజనీర్ తరగతులు ఉచితంగా బోధిస్తున్నాం,అంతేకాకుండా మన కళాశాల నుండి వృత్తి విద్యా తరగతులు ఉత్తీర్ణులై ప్రస్తుతం మంచి మంచి స్థాయిలో ఉన్నారు కావున ,మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆసరగా మేమున్నాం అని ముక్తకంఠంతో విద్యార్థులనుదేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రసాద్,సుగుణ,రాజశేఖర్,మల్లారెడ్డి,జ్యోతి,శైలజ,రాజమణి,కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## నాటుసారా స్థావరాలపై ఆబ్కారీ శాఖ పోలీసు అధికారులు విస్తృత దాడులు.

### పలువురిపై బైండోవర్ కేసులు, -ఆబ్కారి సిఐ చిరంజీవి







**మహబూబాబాద్ బ్యూరో/ సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):**మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం లోఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల సోమవారం అనంతారం,బోడగుట్టతండా, ఏటిగడ్డతండా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిటిఎఫ్ మహబూబాబాద్ , ఎస్టీ ఎఫ్ హైదరాబాద్ టీంలు సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆప్కారి శాఖ సిఐ చిరంజీవి మాట్లాడుతూ ,దాడుల్లో బాదితులు నలుగురిపైకేసులు నమోదు చేయడం జరిగిందని , దాడి సమయంలో 22లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని 800 లీటర్లబెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగిందని అన్నారు. అనంతరం బాదితులను,సంబంధిత మహబూబాబాద్ తాహశీల్దార్ ముందు బైండోవర్ చేయటం జరిగిందని తెలిపారు ఈ దాడులలో సిబ్బంది , నాగేశ్వర్ రావు,. నాగయ్య, నీరజ, ఎస్టిఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్ ఐ లు, చంద్రశేఖర్, అశోక్ ,కిరీటి , .మధు, శివదాస్,కానిస్టేబుళ్లు రాజు,వెంకటరమణ, శ్రీను, ఇబ్రహీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ లకు చివరి అవకాశం

### - ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్




**నర్సంపేట/సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట లో మిగిలిపోయిన మొదటి సంవత్సరం సీట్లకు చివరి అవకాశం గా దోస్తు ద్వారా స్పాట్ ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో మిగిలిపోయిన సీట్లు వివరాలు గ్రూపుల వారీగా దోస్తు వెబ్సైట్లో ఉన్నాయని, ఈనెల 15, 16 తేదీలలో కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అప్లికేషన్ సబ్మిట్ చేసుకోవాలని, జీవో మరియు రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని ఇందులో స్థానిక విద్యార్థులు ఎవరైనా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలుపుతూ స్పాట్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు ప్రభుత్వ స్కాలర్షిప్ వర్తించదని కావున వారు కళాశాల ఫీజు చెల్లించవలసి ఉంటుంది అని గమనించగలరు. విద్యార్థులు ఎవరైనా కూడా డిగ్రీలో ప్రవేశాలు పొందాలని అనుకుంటే కళాశాల దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ ను తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి సంప్రదించగలరని తెలిపారు.

## కృష్ణావతారములో దర్శనమిచ్చిన వెంకటేశ్వర స్వామి




**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారము శ్రీ కృష్ణ తిరునక్షత్రం సందర్భంగా స్వామివారు శ్రీ కృష్ణావ తారములో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. సాయంకళవేళలో ఊయల సేవ, విష్ణు సహస్రనామ పారాయణము, ద్వాదశారాధన తీర్థ ప్రసాద గోష్టి అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నరు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యు లు గణగోని రమేష్ , వేముల వెంకటేశ్వర్లు, రత్నాకర్ రెడ్డి, గోలి రాశేఖర్, దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధానార్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకు లు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి దాతల సహకారం



**ఐనవోలు/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానంలో దాతలు పర్ష సర్వేశ్వర్ రావు యాదవ్ దేవాలయ ఆవరణలో శ్రీ ఎల్లమ్మ దేవాలయం నూతనంగా 30లక్షలతో నిర్మాణం చేయడం జరిగినది, సోమవారం దేవాలయమును సందర్శించి శ్రీ ఎల్లమ్మ దేవాలయానికి చుట్టూ సుమారు రెండు లక్షల వ్యయంతో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం,అన్నదాన సత్రంపై అధునాతన సదుపాయాలతో కాటేజీ నిర్మాణం,త్రిశూల స్నానం చేయుటకు కోనేరు నిర్మాణం చేయుటకు భక్తులు శ్రీ పర్ష సర్వేశ్వర్ రావు యాదవ్ కుటుంబ సభ్యులు సుముకత వ్యక్తం చేశారు, ఈ నిర్మాణాలకు దేవాదాయ ధర్మదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం వారిచే ప్లాన్స్, ఎస్టిమేట్స్ వేయిస్తామని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వణాధికారి కందుల సుధాకర్, చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్, ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## త్రివేణి స్కూల్ విద్యార్థిని వై కావ్య కు అరుదైన గౌరవం

### తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం...

**సత్తుపల్లి/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లో గల గుడిపాడు రోడ్డులోని త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పుల్లారావు, శాంతి ల కుమార్తె వై. కావ్య కెమిస్ట్రీలోని 118 మూలకాలను, వేమన పద్యాలను, ఆసియా ఖండంలోని దేశాలు వాటి కరెన్సీలను అతి తక్కువ సమయంలో చెప్పడం ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం ద్వారా విశిష్ట రికార్డు సాధించడం జరిగింది. తన ప్రతిభ కృషి పట్టుదలతో తను ఈ ఘనతను అందుకోవడం పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సరిత మాట్లాడుతూ కావ్య సాధించిన ఘనతను అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో రికార్డులు నెలకొల్పాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ విజయానికి సహాయపడిన




కెమిస్ట్రీ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ నీ అభినందించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన కావ్య విజయంపై త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రా మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సరిత వైస్



ప్రిన్సిపాల్ శ్రీ పద్మ, క్యాంపస్ ఇంచార్జ్ ఎం వంశీ, అకాడమిక్ ఇంచార్జ్ కే పవన్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కావ్య నీ అభినందించారు.

## పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత



**తల్లాడ/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలో 16.09.2025 , అన్నారుగూడెం ఫీడర్లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును . అన్నారుగూడెం గోపాలపేట ,నరసింహారావుపేట, లక్ష్మీ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయంకలుగును.అసిస్టెంట్ ఇంజనీర్,విద్యుత్ శాఖ వారు తల్లాడ ఏఈ రాయల ప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి చెందిన మునావత్ దల్పు నాయక్ అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిదులు గజవెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ మునావత్ సుజాతనర్సింహా నాయక్,మునవత్ రవి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్,ఛత్రు నాయక్,వెంకటేష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చెయ్యాలి...

## సీడీపీఓ మధురిమ





**నర్సంపేట/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):**పోషణ్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని సీడీపీఓ మధురిమ అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ పోషణ్ భీ పఢాఈ భీ కార్యక్రమని మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రాజెక్ట్ సీడీపీఓ మధురిమ , మెడికల్ ఆఫీసర్ అరుణ్ నర్సంపేట పట్టణం లోని ఐఎంఏ హాల్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల బాంజీపేట మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, పల్లె దవాఖానా లో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ హెల్త్ సూపర్ వైజర్ రామలింగయ్య మాట్లాడుతూ ఐ సి డి ఎస్ , హెల్త్ డిపార్ట్మెంట్ల సమిష్టి కృషితో ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తున్నామని, ఇదే స్ఫూర్తి తో ఇలాంటి కార్యక్రమాలలో తమ వంతు పాత్ర కూడా పోషిస్తామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేస్తున్నామని, పోషకాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య పిల్లలకు సరళ రీతిలో విద్యాబోధన చేయడం కోసం ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని దీనిని అంగన్వాడీ టీచర్లు సద్వినియోగం చేసుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, మాధవి, వాసంతి,పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిత, డివిజన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష,కోశాధికారి పల్లెపాటి రాణి, నర్సంపేట, ఖానాపూర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు . రమాదేవి, జ్యోతి, నాగమణి, మల్లికాంబ, సెక్టార్ లీడర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపు కోసం ఎంఆర్పి ఎస్ నిరసన...



**సత్తుపల్లి/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):**
పింఛన్ల పెంపు కోసం ఎం ఆర్ పి ఎస్ నాయకులు సత్తుపల్లి లో ఆందోళన చేపట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ.6 వేలు,వితంతువులకు రూ.4 వేలు పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పటకీ 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఆ హామీ నెరవేర్చలేదని ఎంఆర్పిఎస్ నాయకులు విమర్శించారు. ఎం ఆర్పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, ఎంఆర్ఓ కి వినతి పత్రం అందజేశారు.

# చెల్పూర్ లో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### - జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి .







**హుజురాబాద్/సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త):**కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ మండలం, చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.దాదాపు 250 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్ వైద్య నిపుణులు సహకారం అందించారు.ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, మానవ శరీరంలో కళ్ళు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు హితవు పలికారు.ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, వారు చెల్పూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని, సరిత వివరించారు.కంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలు జయన్న ఫౌండేషన్, శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని జయన్న ఫౌండేషన్ ప్రకటించింది.

# మేకల పద్మ యాదవ్ కు ఉత్తమ జాతీయ శ్రీ సాయి ప్రజా సేవ రత్న పురస్కారం



**ఖమ్మం బ్యూరో/సెప్టెంబర్15 (జర్నలిస్ట్ వార్త):**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో వివేకానంద కాంప్లెక్స్ కెమిస్ట్ హ్యాండ్ డ్రాగెస్ట్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఉత్తమ జాతీయ శ్రీ సాయి ప్రజా సేవ రత్న పురస్కారం 2025న నేచర్ యానిమల్ కేర్ సెంటర్ ఖమ్మం శ్రీ పద్మ యాదవ్ కి శ్రీ జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ జాతీయ ప్రజాసేవ రత్న అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మ యాదవ్ మాట్లాడుతూ జాతీయస్థాయి పురస్కారం లభించినందుకు సంతోషంగా ఉందని గతంలో ఎన్నో అవార్డులు వచ్చాయి కానీ సోమవారం తీసుకున్నా అవార్డుకి ఒక ప్రత్యేకత ఉన్నదని అన్నారు.

# మహిళలను కోటీశ్వరులు ను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### - ఎంఎల్ఏ యశస్విని రెడ్డి.





**రాయపర్తి/సెప్టెంబర్ 15(జర్నలిస్ట్ వార్త):**
మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు, మదర్ యూనిట్స్ పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉదేశ్యంతో సిఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు.మహిళలు ఆర్ధికంగా బలపడితే కుటుంబం బలపడుతుందని అన్నారు.ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మహిళల ఆర్థిక సుస్థిరతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు.మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు, ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,32 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్, ఏపీఎం రవీందర్,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాగులు బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన ,లతీఫ్



**వైరా/ సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):** మండలం , సిరిపురం కేజీ , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,లో, షేక్ లతీఫ్ ఆధ్వర్యంలో , గ్రామ సంఘ సేవకర్త అయినా షేక్ లతీఫ్ మా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు , పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా . సిరిపురం కేజీ గ్రామ కార్యదర్శి నాగ శేషు రెడ్డి మాట్లాడుతూ .మాకు మా పాఠశాలకు వారి సహాయ సహకారాలు అందించినందుకు మా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , సావిత్రి ఉపాధ్యాయురాలు , ఇంద్రాణి తరపున విద్యార్థుల తరఫున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో , గ్రామ కార్యదర్శి నాగ శేషు రెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి ఉపాధ్యాయులు, ఇంద్రాణి . అంగన్ వాడి, టీచర్. జి రాజేశ్వరి . మోరంపూడి. మోహన్ రావు. తదితరులు పాల్గొన్నారు .

# నకిలీ విత్తనాలు తో నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన..సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.



**వేంసూర్/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):**
వేంసూరు మండలం - కందుకూరు మరియు భరిణి పాడు గ్రామాలలో వరుణ్ ఆగ్రో టెక్ కంపెనీ వారు కందుకూరు గ్రామ మరియు భరిణి పాడు గ్రామ రైతులకు సుమారు 3,000 ఎకరాలు రైతులకు 2782 నెంబర్ గల వరి విత్తనాలు అందించటం వల్ల ఆ విత్తనాలు తో వరి వేసిన రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్ట పోయిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం ఉదయం కందుకూరు, భరిణి పాడు రైతుల పొలాలకు వెళ్లి వరి పంటలను నేరుగా రైతులతో కలిసి పరిశీలించారు.అనంతరం రైతులతో కలిసి కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో అధికారులు తో కలిశారు. అనంతరం భరిణి పాడు గ్రామం లో రైతులతో కలిసి అధికారులతో సమావేశం అయినా ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి మరియు మట్టా దయానంద్ .నకిలీ విత్తనాలు మరియు నష్ట పోయిన రైతుల వివరాలు, పంట పొలాలు గురించి పూర్తి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఏ డీ, ఏ ఒ, ఎంఆర్ ఓ, ఎంపిడిఓ మరియు సంబంధిత అధికారుల నుండి పూర్తి వివరాలు సమాచారం తెలుసుకున్నఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, నకిలీ విత్తనాలు ద్వారా నష్ట పోయిన రైతులకు అన్ని విధాలా నష్ట పరిహారం అందె విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని తెలిపారు...నకిలీ విత్తనాలు తయారు చేసిన కంపెనీ లపై మరియు అమ్మిన వారి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు...వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి విచారణ చేసి తగిన నివేదిక ను వెంటనే ప్రభుత్వం కు అందించాలి అని ఆదేశించారు.. నకిలీ విత్తనాలు ద్వారా నష్ట పోయిన రైతులకు ధైర్యం చెప్పి, రైతులకు అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎం సి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ డీ, ఎంఆర్ ఓ, ఎంపీడీఓ, ఎస్ ఐ, ఏ ఓ, ఏఈఓ, సెక్రటరీ,ప్రభుత్వ అధికారులు, రైతు సోదరులు, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు,దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, ఫజుద్దీన్,వెంకటేశ్వర రెడ్డి, నాని,కందుకూరు, భరిణి పాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళానాయకులు, పాల్గొన్నారు.



# తల్లాడలో చిన్నకోటయ్య పండ్ల దుకాణం పునఃప్రారంభం..

**తల్లాడ/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):**



తల్లాడలోని మట్టమ్మ హెూటల్ ప్రక్కన అన్నిరకాల పండ్లు, ఫలాల దుకాణాన్ని ఈలప్రోలు చిన్నకోటయ్య సోమవారం లాంఛనంగా పున ప్రారంభించారు. పండ్లు ఫలాలు అమ్మటంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన చిన్న కోటయ్య ఇటీవల కొన్ని కారణాలవల్ల దుకాణాన్ని మూసివేశారు. మరలా పండగల నేపథ్యంలో తిరిగి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ధరలకే నాణ్యమైన సరుకును వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ గతంలో లాగే తన వ్యాపార అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బియ్యవరపు శ్రీనివాసరావు ఉన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఎస్. సమ్మయ్య



**వర్ధన్నపేట/సెప్టెంబర్15(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ (ఎఫ్ ఏ సి) గా ఎస్. సమ్మయ్య పదవీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కమిషనర్ గా ఉన్న సుధీర్ బాబు బదిలీలో హైదరాబాద్ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి రావడంతో వెళ్ళిపోయారు. దీంతో వరంగల్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్యను అదనంగా ఈ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ టి. కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.